# అప్రమత్తతతో పరీక్షలు నిర్వహించాలి..

**పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ జి రవినాయక్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :** పూర్తి అప్రమత్తతతో, అత్యంత జాగ్రత్తగా పదవ తరగతి పరీక్షలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ ఆదేశించారు. 10వ తరగతి పరీక్షలలో భాగంగా మంగళవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పలు పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ పోలీస్‌లైన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని సందర్శించి అక్కడ పరీక్షకు హాజరైన విద్యార్థులు, గైర్హాజరైన విద్యార్థుల సంఖ్య, తదితర వివరాలను చీఫ్ సూపరింటెండెంట్ కవిత ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పరీక్షకేంద్రంలో చేసిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం బేసిక్ ప్రాక్టీసింగ్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని సైతం జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి అక్కడ రెండవ రోజుపరీక్షకు హాజరైన విద్యార్థులశాతం, గైర్హాజరు తదితర వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌తో తెలుసుకోవడమే కాకుండా పరీక్షకేంద్రాలలో పోలీస్‌బందోబస్తు, భద్రత తదితర విషయాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ వారికి అప్పగించిన బాధ్యతను తూచ తప్ప కుండా నెరవేర్చాలని, ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే తమ దష్టికి తీసుకురావాలని ఆదేశించారు.



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

# పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి..

**నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షలు మొదలైన సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఉదయం జిల్లా విద్యాధికారితో కలిసి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రైవేట్ పాఠశాలలైన శ్రీసాయి హైస్కూల్‌ను పది పరీక్షల విధానాన్ని పరిశీలించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ నిర్వహణాధికారులను ఆదేశించారు. సందర్శించిన జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రానికి విద్యార్థులు సమయానికి చేరుకున్నారా లేదా రవాణాలో ఏమైనా ఇబ్బందులు వచ్చాయి అని ఆరా తీశారు. విద్యార్థుల హాల్ టికెట్‌లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారా లేదా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లతో సహ ఎవరై పరీక్ష కేంద్రాలలో సెల్‌ఫోన్లతో రావడానికి అనుమతి లేదని ఆదేశించారు. ఇన్విజిలేటర్లను కూడా తనిఖీ చేయాలన్నారు. నిబంధనలు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల సమీపంలో 144 సెక్షన్‌ను అమలు చేశామని, పరీక్ష కేంద్రంలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశామని జిల్లా కేంద్రంలో ఉన్న జిరాక్స్ సెంటర్‌లను మూసివేయించడం జరిగిందని డీఈఓ లియాఖత్ అలీ తెలిపారు. పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకై నీటి సదుపాయం, విద్యుత్, ఫ్యాన్లు, ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో విద్యాధికారి లియాఖత్ అలీ, యాదయ్యశెట్టి, ఆర్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.



పదవ తరగతి పరీక్షా సెంటర్లను పరిశీలిస్తున్న కలెక్టర్

# ప్రమాద భాదితులకు సర్కారు చేయూత..

**రూ.8.5లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు..**

**ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటంపల్లి గ్రామానికి చెందిన వేముల చెన్నయ్య సాగర్, లలిత, వేముల యాదయ్య సాగర్, చంద్రకళ దంపతులు, యాదయ్య కుమారుడు మంజిత్ సాగర్ లు ఉప్పరి పనిచేస్తూ కోకాపేటలో జీవనం సాగిస్తున్నారు. గత ఏడాది స్వగ్రామానికి వెళ్తుండగా ఓఆర్ఆర్ వద్ద వీరు ప్రయాణిస్తున్న కారును లారీ గుద్దింది. ఈ ప్రమాదంలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. బాదితుల చికిత్సకు చేసిన ఖర్చుల నిమి త్తం రూ.8.5లక్షల ముఖ్యమంత్రి సహా యనిధి నుండి మంత్రి నిరంజన్ రెడ్డి మంజూరు చేయించారు. గ్రామంలో వీరి పరిస్థితి తెలుసుకొని ఒక డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు యేశారు. హైదరాబాద్ లో జీవనం సాగిస్తూ స్వగ్రామానికి వచ్చి వెళ్తున్న సగర కుటుంబీకులు సర్కారు అండగా నిలిచింది. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ప్రత్యేక కృషితో ఆ కుటుంబాలకు రూ.8.5లక్షలు మంజూరు కాగా ఈ మేరకు మంత్రుల నివాస సముదాయంలో బాదిత కుటుంబాలకు చెందిన భర్తలకు రూ.2లక్షల చొప్పున, భార్యలకు రూ.1.75లక్షల చొప్పున, బాలుడికి రూ.1లక్ష చొప్పున మంజూరైన చెక్కులు మంత్రులు వారి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి తమకు సాయం అందేలా చూసిన బీఆర్ఎస్ నేత మోడల పురుషోత్తంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణా నాయక్, మాజీ మార్కెట్ చైర్మెన్ కూచూరు లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

# మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు..

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** రేవల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నేత భాస్కర్‌రావు బీఆర్ఎస్‌లో చేరారు. హైదరాబాద్ లోని బంజారాహిల్స్ మంత్రుల నివాస సముదాయంలో కండువా కప్పి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. భాస్కర్ రావుతో పాటు పలువురు నాయకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ భీమయ్య, ఎంపీపీ సేనాపతి, సింగిల్ విండో చైర్మెన్ రఘుయాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు రఘురామరావు, సర్పంచులు సునీల్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి, అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

# పాలమూరులో బీజేపీకి ఒక్క సీటు రాదు..!

- **జిల్లాకు, నియోజకవర్గానికి ఇక్కడి నాయకులు ఏం చేశారో చెప్పాలి**
- **పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇప్పించాలి**
- **విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్4, ప్రభాతవార్త:** ఇక్కడ పోటీ చేయాలని పోటీ పడి మరి జాతీయ నేతలను కోరుతున్న నేతలు, ఈ ప్రాంతానికి ఏం కావాలో ఒక్క సారైనా చెప్పారా అని, ఏదైనా తీసుకొచ్చారా అని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బీజేపీ నేతలను ప్రశ్నించారు. భూత్పూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపో తల ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసురుకవాలని డిమాండ్ చేశారు. 2014లో అధికారంలో వస్తే జాతీయ హోదా తెస్తామని చెప్పి ఇప్పటి వరకు ఆ విషయం ఎందుకు తీయరో చెప్పాలన్నారు. పాలమూరు రంగారెడ్డి పథకానికి కనీసం ఒక్క రూపాయి ఇచ్చారా అని ప్రశ్నించారు. కర్ణాటక, ఏపీలో జాతీ హోదా ఇచ్చిన కేంద్రం తెలంగాణ ప్రాజెక్టుకు ఎందుకు జాతీయ హోదా ఇయ్యదో తెలుపాలన్నారు. ఇక్కడి బీజేపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే మోడీ ఇంటి ముందు ధర్నా చేయాలన్నారు. బీజేపీ నేతలు నిజంగా జాతీయ హోదా తెస్తే ఇక్కడి ప్రజలు సైతం హర్షిస్తారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి కూడా ఏమీ చేయలేని వారు రేపు రాష్ట్రంలో అధికారంలో ఉంటే ఏం చేస్తారని దుయ్యబట్టారు. కర్ణాటకలో అధికారంలో ఉండి రూ.2వేల పింఛన్, రైతుబంధు, బీమా, కల్యాణలక్ష్మి, దళితబంధు లాంటి పథకాలు ఒక్కటైనా ఇస్తున్నారా అని ప్రశ్నించారు. వాళ్లు ఏం చేయలేరని, ఓట్లు, సీట్లు మాత్రమే కావాళ్లకు కావాలని ప్రజలకు మంచి చేయాలనే విజన్ లేదన్నారు. పాలమూరు అంటే కేసీఆర్‌కు అభిమానమని, 14లక్షల మంది వలస వెళ్లిన ప్రాంతమని, అందుకే ఈ జిల్లాకు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ అన్ని వర్గాల్లో ముందంజలో ఉన్నది. ప్రతి తండాకు బీటీ రోడ్డు నిర్మించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో దేవరకద్ర నియోజకవర్గంలో 32 తండాలు పంచాయతీలుగా మారాయన్నారు. నియోజకవర్గంలో బీటీ రోడ్ల నిర్మాణానికి రూ. 16.83కోట్లు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్ పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల


# హనుమాన్ దేవాలయంలో ఆచారి ప్రత్యేక పూజలు

**కల్వకుర్తి, ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో ఆంజనేయస్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా మాజీ జాతీయ బీసీ కమీషన్ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఆచారికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు శ్రీశైలం, బీజేపీ నాయకులు దుర్గప్రసాద్, నరసింహ, రవిగౌడ్ తదితరులు ఉన్నారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న తల్లోజు ఆచారి

# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# డిసెంబర్ చివరి నాటికి కర్వెన నీళ్లు..!

- **భవిష్యత్తులో కోయిల్‌సాగర్ నుంచి జూరాలకు రివర్స్‌పంపింగ్**
- **జెడ్పీ సమావేశాలంటే గతంలో రభస**
- **కేసీఆర్ విజన్ కారణంగానే తాగునీరు, నిరంతర విద్యుత్**
- **జెడ్పీ సర్వసభ్య సమావేశంలో ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్4, ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి ఇప్పటికే సాగునీరందిస్తున్నామని, కర్వెన రిజర్వాయర్ పనులు 80శాతం పూర్తయ్యాయని, డిసెంబర్ నాటికి పూర్తి చేసి నీళ్లందిస్తామని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివా స్‌గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం మహబూబ్‌నగర్ జెడ్పీ సమావేశ మందిరంలో జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వ సభ్య సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హారజ య్యారు. సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఇప్పటివరకు వరద వస్తే కోయిల్ సాగర్ నింపేదని, భవిష్యత్తులో కోయిల్ సాగర్‌నుంచే రివర్స్ పంపింగ్ చేపట్టి జూరాల నింపుతామని మంత్రి వెల్లడించారు. త్వరలోనే ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులతో కలిసి కర్వెన ప్రాజెక్టు టన్నెల్ పనులను పరిశీలించేందుకు వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో జెడ్పీ సమావేశం అంటే కేవలం నీళ్ల మీదనే సమావేశం సాగేదని, పోడియం వద్దకు వచ్చి ఆందోళనలు చేసిన పరిస్థితులు ఉండేవన్నారు. స్వరాష్ట్రంలో తాగునీరు, విద్యుత్ సమస్య తీరిందన్నారు. మహబూబ్‌నగర్‌కు కూత వేటు దూరంలో 25వేల ఎకరాల విస్తీర్ణంలో అటవీ ప్రాంతం ఉండడం ఈ ప్రాంతానికే గొప్ప విషయమన్నారు. కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్ నుంచి మైసమ్మ వరకు అడవీ మార్గంలో 13కిలోమీటర్ల మేర జంగిల్ సఫారీ ఏర్పాటు చేస్తామన్నారు. ఫతేపూర్ మైసమ్మ దేవాలయం కోసం 10ఎకరాల అటవీ స్థలాన్ని ఇవ్వాలని దానికి బదులుగా 20ఎకరాలు వెంకటాపూర్ వద్ద ప్రభుత్వ భూమిని అప్పగిస్తామన్నారు. సమ్మక్క, సారక్క, జూబ్లిహిల్స్ పెద్దమ్మతల్లి వద్ద చేసిన ఏర్పాట్ల తరహాలో ఫతేపూర్ మైసమ్మ ఆలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తామన్నారు.

సాంఘిక సంక్షేమ భాగంగా దళితబంధు కింద వచ్చే యూనిట్ల వివరాలు సిద్ధం చేయాలన్నారు. ఏ యూనిట్లకు ఇవ్వాలో ముందే ప్రణాళికలు తయారు చేయాలని ఈడీ యాదయ్యగౌడ్‌ను ఆదేశించారు. భవిష్యత్తులో అన్ని వర్గాలకు దళిత బంధు లాంటి పథకం అమలు చేస్తామన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిళ్లు నిరంతరంగా నడిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా ఇబ్బంది కావొద్దని, విద్యార్థులకు వసతి, చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు సమకూర్చాలన్నారు. అవసరమైతే తన నిధుల నుంచి కూడా ఇస్తామన్నారు. వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద మండలాలకు మంజూరైన రహదారులు, మెటీరియల్ కాంపోనెంట్ కింద పూర్తయినవి, పెండింగ్‌లో ఉన్నవి, నిధులు కావాల్సినవి పూర్తి వివరాలు ఇవ్వాలని డీఆర్‌డీవో యాదయ్యను కోరారు. గిరి వికాసం కింద మంజూరైన బోర్లపై దృష్టి సారించాలన్నారు. సీసీ రోడ్లకు సబంధించి ఇంకా చెల్లింపులకు ఎన్ని నిధులు అవసరముందో వివరాలు ఇవ్వాలన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రాల వివరాలు సమర్పించాలన్నారు. జాతీయ రహదారిపై జానంపేద వద్ద 50 పడకల ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు.

అంతకముందు వ్యవసాయ శాఖ రివ్యూలో భాగంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ రైతుబంధు, బీమా డబ్బులు కొన్ని బ్యాంకులు తమ పాత అప్పుకింద జమ చేసుకుంటున్నాయని తెలుపగా కలెక్టర్ స్పందిస్తూ అలాంటి డబ్బులు వాపస్ ఇప్పిస్తామని చెప్పడమే కాకుండా బ్యాంకులపై చర్యలు తీసుకుంటామన్నారు. రెండో విడుదల గొర్రెల పంపిణీలో భాగంగా జిఆల్లలో 16918 యూనిట్లు పంపిణీ చేయాల్సి ఉందని ఆ శాఖ అధికారి మధుసూదన్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, కలెక్టర్ జి రవినాయక్, అదనపు కలెక్టర్ సీతారామారావు, జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య జెడ్పీ సీవో జ్యోతి పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి



సమావేశానికి హాజరైన సభ్యులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల




మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్

# సలేశ్వరం జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి..

- **భక్తులు ఆరోగ్య సమస్యలను పరీక్షించుకొని సలేశ్వర దర్శనానికి నడక ప్రారంభించండి...**
- **తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధిక సంఖ్యలో తాగునీటిని ఏర్పాటు చేయాలి**
- **నడక దారి వెంట సోలార్ విద్యుదీకరణను ఏర్పాటు చేయాలి: జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** నేటి నుంచి ప్రారంభమై ఈ నెల 7వ తేదీ వరకు కొనసాగే సలేశ్వరం జాతరకు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, అదనపు ఎస్పీ రామేశ్వర్, డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, ఇతర జిల్లా అధికారులు, సలేశ్వరం ఆలయ కమిటీ సభ్యులతో జాతర ఏర్పాట్లపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకార్యలు లేకుండా రాత్రి పూట నడిచే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సారి జాతరకు ఏప్రిల్ 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు 3 రోజుల పాటు భక్తులకు అనుమతిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఫరహాబాద్ నుంచి లోపలికి అనుమతి ఉంటుందని, ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లో అడవి లోపలికి అనుమతించరని తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలన్నారు. అడవిలో ప్లాస్టిక్ వస్తువులు అనుమతించరాదని, జాతరకు వచ్చే భక్తులకు ప్రమాదవశాత్తు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అటవీ శాఖ సిబ్బందితో కలిసి పోలీస్ శాఖ వారు గట్టిబందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. రాత్రివేళల్లో నడిచే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా మధ్య మధ్యలో సోలార్ లైట్లను ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. ఆర్టీసీ బస్సులు నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట డిపోల నుంచి కండిషన్‌లు ఉన్న బస్సులు మాత్రమే నడిపించాలన్నారు. వైద్య శాఖ తరుపున 3 చోట్ల ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్య సిబ్బందిని, అంబులెన్స్‌లను ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటికి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ తరుపున ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరాకు కొదవ లేకుండా 30 వాహనాల ట్రాక్టర్లతో పాటు వీలైనన్ని ఎక్కువ సంఖ్యలో సింటెక్స్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఆర్డీఓ పాండునాయక్, జిల్లా ఇమినేషన్ అధికారి రవినాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీధర్‌రావు, డీఎస్పీ కృష్ణ కిశోర్, ఆర్టీసీ డీఎం ధర్మసింగ్, రాజశేఖర్, తహసీల్దార్ కృష్ణ, ఫైర్ అధికారితో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి..

**- దృష్టి లోపం ఉంటే పరీక్షలు చేయించుకోవాలి**

**- కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**




కంటి పరీక్షలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** దృష్టిలోపంతో బాధపడుతున్న ప్రతతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సూచించారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులోని అనురాగిణి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వ రహిత తెలంగాణగా మార్చడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ముందుచూపుతో కంటి వెలుగు పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని ఏమైన లోపం ఉంటే ఉచితంగా అద్దాలు మందులు పంపిణీ చేస్తారన్నారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం, పథకం తీసుకొచ్చినా ప్రజా శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన వృద్ధులను ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. పింఛన్లు సమయానికి అందుతున్నాయా లేదా అని అడిగితెలుసుకున్నారు. శిబిరానికి వచ్చిన వారికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీరవీందర్, కమిషనర్ షేక్ అహ్మద్, నాయకులు రామ్మోహన్, బీకేఆర్, వైద్యుడు శివకాంత్ పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** జిల్లాలో పదో తరగతి పరీక్షల సందర్భంగా మంగళవారం ఉదయం జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు శ్రీసాయి హైస్కూల్, జడ్పీహెచ్ఎస్ బాలికల హైస్కూల్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందిని పరీక్షలకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకుని వారికి భద్రతపరమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు పారదర్శకంగా జరిగేలా ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా బోర్డ్‌ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ పరీక్షల నియమాల ప్రకారం పరీక్ష కేంద్రాల దగ్గర పక్కాగా బందోబస్తు ఏర్పాటు చేయడమైనదని జిల్లాలోని మొత్తం 38 పదవ తరగతి పరీక్షా కేంద్రాల దగ్గర కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడమైనది.క్వశ్చన్ పేపర్ పరీక్షా కేంద్రాలకు వెళ్లే సమయంలో పూర్తి ఎస్కార్ట్‌తో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలులో ఉంటుందని పరీక్షా కేంద్రాలలోనికి ఎగ్జామ్స్ సూపరింటెండెంట్‌లు, ఇన్విజిలేటర్లు, ఉపాధ్యాయులు ఎవరికి సెల్ ఫోన్లు అనుమతి లేదని పరీక్ష కేంద్రాలలోకి వెళ్లే ముందు పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతే పంపించడం జరుగుతుందని సిసి కెమెరాల నిఘా నీ డలో ప్రశాంతంగా జరుగుతున్నాయని ప్రజలు, విద్యార్థులు పోలీసుల కు సహకరించాలని ఎస్పీ తెలిపారు. ఎస్పీతో పాటు ఎస్బీ సిఐ రామ్ లాల్, సిఐ రవిబాబు, ఆర్ఐ కృష్ణయ్య, ఎస్సై సురేష్, పోలీస్ సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.



పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్న ఎస్పీ

# మన ఊరు మన బడి పనులు వేగవంతం చేయాలి..

**అమరచింత,ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమంలో కేటాయించిన పాఠశాల భవనాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరచింత మండల పరిధిలోని మస్తీపూర్ గ్రామంలో మన ఊరు మన బడిలో మంజూరైన పాఠశాల భవన నిర్మాణ పనులు పరిశీలించారు. పాఠశాల భవన నిర్మాణంలో నిర్లక్ష్యం వహించిన గుత్తేదారుడిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించి గుత్తేదారుని మార్చాలని అధికారులను ఆయన ఆదేశించారు. బిల్డింగ్ పనులు 15రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలో వైకుంఠధామం, తడి చెత్త, పొడి చెత్త, హరితహారం ప్లాంటేషన్ ను పరిశీలించారు. తడి, పొడి చెత్త ద్వారా ఆదాయ వనరులను గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామ అభివృద్ధి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హరితహారంలో వేసవికాలంలో భావి తరాలకు ఉపయోగపడే మామిడి, వేప చెట్లు, మొక్కులు నాటాలని అధికారులను కోరారు. జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఉన్న ఉపాధ్యాయులు 5మంది మాత్రమే ఉన్నారని, పాఠశాలనవ ఉపాధ్యాయులను నియమించాలని కలెక్టర్‌ను గ్రామస్థులు కోరారు. అనంతరం అమరచింత మున్సిపల్ కేంద్రంలో జరుగుతున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని పరిశీలించారు. కంటి వైద్యశిబిరానికి హాజరవుతున్న వారికి త్రాగునీరు మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ కమీషనర్‌కు తెలిపారు. పట్టణంలో జరుగుతున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పరిశీలించారు. 4నెలల్లో పనులు పూర్తి చేయాలని గుత్తేదారునికి తెలిపారు. అక్కడినుండి మండల తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ధరణి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో షేక్‌చాంద్ బాష, ఎమ్‌పీడీఓ జ్యోతి పరుషిమా, మున్సిపల్ చైర్‌పర్సెన్ వి.మంగమ్మ, వైస్ చైర్మెన్ జీ.ఎస్.గోపి, మున్సిపల్ కమీషనర్ మహ్మద్ ఖాజ, ఏఈ ధర్మరాజు, వైస్‌ఎంపీపీ బాల్‌రెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మీ, బీ.ఎస్.రాజ్ కుమార్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



మస్తీపూర్ గ్రామంలో హరితహారం మొక్కలను పరిశీలిస్తున్న కలెక్టర్..



మస్తీపూర్ గ్రామంలో మన ఊరు మన బడి పనులు పరిశీలిస్తున్న కలెక్టర్

## పీయూలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

**- హాజరైన 75 మంది అభ్యర్థులు**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ కిషోర్ హాజరై ప్రసంగించారు. ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ స్కిల్స్‌తోపాటు సబ్జెక్టుపై పట్టు ఉంటే ఎక్కడికెళ్లినా రాణించవచ్చన్నారు. ఒక ఉపాధ్యాయుడిగా ముఖ్యమైనది క్రమశిక్షణ, ప్రవర్తన, అలవాట్లు మంచిగా ఏ ఉద్యోగం అయినా చేయవచ్చున్నారు. మొదట విద్యార్థులందరి పేర్లు నమోదు చేసుకొని, రాత పరీక్ష తర్వాత డెమో మీటింగ్ ఉంటుందని వారం తర్వాత హెడ్ ఆఫీస్ నుంచి ఎంపికైన అభ్యర్థుల వివరాలు తెలియజేస్తారన్నారు. ప్లేస్‌మెంట్ అధికారి డా.ఎస్ఎన్ అర్జున్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు డెమో కచ్చితంగా ఇవ్వాలని, బాడీ లాంగ్వేజి, ఐ కాంటాక్ట్ ఉండేట్లు చూసుకోవాలన్నారు. కార్యక్రమం నిర్వహించినందుకు వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్, రిజిస్ట్రార్ గిరిజామంగ తాయారు, కే రాజ్‌కుమార్ అభినందించారు. మొత్తం సెలక్షన్స్‌కు 75 మంది హాజరుకాగా, 66 రాతపరీక్ష రాయగా, 60మంది డెమోకు ఎంపికైనట్లు అర్జున్‌కుమార్ తెలిపారు.



## వలలో చిక్కి చిరుత మృతి..?

**ఆలస్యంగా వెలుగులోకి ఘటన.. విచారణ జరుపుతున్న అటవి అధికారులు**

**నవాబ్‌పేట, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :** మండలంలోని చాకలిపల్లి గ్రామ శివారులో అడవి పందుల కోసం వేసిన వలలో చిక్కుకుని చిరుత మృతి చెందినట్లు జోరుగా ప్రచారం కొనసా గుతుంది. వివరాల్లోకి వెళ్తే గత మార్చి నెలలో చాకలిపల్లి శివారులో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు అడవి పందుల కోసం రాత్రిపూట వల కట్టారు. దట్టమైన అటవి ప్రాంతానికి సమీపంలో వల కట్టడంతో అదే ప్రాంతంలో సంచరిస్తున్న చిరు వలలో చిక్కుకుని మృతి చెందినట్లు తెలిసిం ది. చిరుత మృతి చెందిన ఘటనను వేటగాళ్లు కప్పి పుచ్చడానికి అదేరోజు చిరుత చర్మం, కాలిగో ర్లు కాల్చి వేసినట్లు సమాచారం.కాగా ఎనిమిది రోజుల కిందటి ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో అటవిశాఖ అధికారులు ముమ్మరంగా విచారణ కొనసాగిస్తున్నారు. ఇప్పటికి అనుమాని తులను విచారించినట్లు తెలిసింది. ఈ విషయమై ఫారెస్టు బీట్ ఆఫీసర్ లక్ష్మణ్‌నాయక్‌ను వివరణ కోరగా కొన్ని రోజుల కిందట ఈ ఘటన వెలుగులోకి రావడంతో విచారణ జరుపుతున్నట్లు చెప్పారు.అడవిలో చిరుతకు సంబంధించిన కొంత కాలిన చర్మం లభించిందని దానిని కోయంబత్తూరు ల్యాబ్‌కు పంపినట్లు చెప్పారు. ఆనివేదిక ఆధారంగా త్వరలోనే అనుమానితులను విచారించనున్నట్లు ఆయన వివరించారు.

## 7వ వార్డు అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తా...

**కల్వకుర్తి,ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలోని 7వ వార్డును ప్రజల సహకారంతో అన్ని విధాల అభివృద్ధికి చేయడానికి కృషి చేస్తానని కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఎమ్మెల్సీ నిధుల నుంచి మంజూరైన రూ.5లక్షల నిధులతో 7వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టారు. కాలనీలో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కౌన్సిలర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ కాలనీల్లో చేపడుతున్న పనులు నాణ్యతగా చేపట్టాలన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంల సహకారంతో మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేపడుతానన్నారు. హనుమాన్‌నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నిర్మించబడుతుండటంతో కాలనీ ప్రజలు కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దున్న సురేష్, పవన్, కృష్ణయ్య, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.



## ఆలయాలాభివృద్ధి ప్రధాత...సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి

**వెల్దండ, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:**గ్రామాల్లో, తండాల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన ఆలాయాలాభివృద్ధికి ప్రధాతగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి నిలుస్తున్నారని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఉబ్బలగట్టుతాండ గ్రామ పంచాయతీ పరిధిలోని రావిచెట్టుతాండలో మున్నసాద్ దేవాలయాభివృద్ధి పనులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రూ.1.30లక్షల చెక్కును వరప్రసాద్‌రెడ్డి అందించారు. కార్యక్రమంలో తాండ వాసులు కీమ్యనాయక్, శ్రీనునాయక్, వెంకట్, పంతులనాయక్, అమ్రు, గోపాల్, సర్కార్, లక్కారాం, పుణ్య, పంతుల, కాల్యతో పాటు తదితరులు ఉన్నారు.



## నల్లమట్టిని తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

**వెల్దండ, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:**మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామ సమీపంలోని పల్లె చెరువు నుంచి 10 సంఖ్యలో టిప్పర్ల ద్వారా అక్రమంగా నల్లమట్టిని గత రెండు రోజులుగా తరలిస్తుండటంతో గ్రామస్తులు అడ్డుకున్నారు. టిప్పర్ల ద్వారా విలువైన నల్లమట్టిని హైదరాబాద్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. విలువైన, భూసారం ఉన్న నల్లమట్టిని స్థానిక పొలాల్లో రైతులు వాడుకుంటే పంటలు దిగుబడి పెరిగే అవకాశం ఉంది. నిబంధనలను తుంగలో తొక్కి సారవంతమైన మట్టిని తరలించేందుకు ఒకపక్క పెద్ద ఎత్తున్న టిప్పర్లలో తరలిస్తున్న క్రమంలో పొలాలతో పాటు గ్రామంలోని రహదారులు సైతం పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉంది. విలువైన మట్టిని దర్జాగా పట్టపగలే దోచుకొని పోతుంటే ఊరుకునేది లేదని గ్రామస్తులు హెచ్చరించారు.



## బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన ఏర్పాట్లను పరిశీలించిన యువ నాయకుడు అజయ్

**ఇటిక్యాల, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :** మండల పరిధిలోని షాబాద్ గ్రామంలో బుధవారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహిస్తుండగా మంగళవారం అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం తనయుడు రాష్ట్ర యువ నాయకుడు డా. అజయ్ స్థానిక మండల బిఆర్ఎస్ నాయకులు జయచంద్రారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, స్థానిక గ్రామ ఎంపిటిసి తిరుపతిరెడ్డితో కలిసి సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ ఆత్మీయ సమ్మేళన సభకు 14 గ్రామాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కానున్నట్లు వారందరికి సరిపోయేలా సభ ఏర్పాట్లను చేపట్టాలని తా గునీటి సౌకర్యం, కార్యకర్తలకు అవసరమైన ఇతర సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించాలని స్థానిక నాయకులను ఆదేశించారు. ఈ సమావేశానికి ఇంఛార్జి ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవిందర్‌రావు,ఎమ్మె ల్యే అబ్రహం, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత,మండల పార్టీ నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు.



## ఐసిడిఎస్ సంయుక్త పోషణ పక్షం ముగింపు కార్యక్రమం

**మద్దూరు, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని రైతువేదికలో ఐసిడిఎస్ సెక్టార్‌లో పోషక పక్వాడ (పోషకపక్షం) ముగింపు సంబరాలు జరిగాయి. కార్యక్రమంలో అంగన్‌వాడి సర్వీస్‌ల గురించి పోషకాహారం యొక్క విశిష్టత, వాటి వినియోగం గురించి అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎంపిపి విజయలక్ష్మి, సర్పంచ్ అరుణ, డిడబ్ల్యూఓ వేణుగోపాల్, సిడిపిఓ రోజారాణి, న్యూట్రిషన్ సైంటిస్టు అనిత, సచ సెంటర్ అధికారి క్రాంతి, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు,అంగన్‌వాడి టీచర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైభవంగా వీరభద్రస్వామి పల్లకిసేవ..!

**స్వామివారి రథయాత్రలో వందలాది మంది భక్తజనం**

**కోయిల్‌కొండ, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :** స్వయంభూగా వెలసిన శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటిరోజు మంగళవారం కోయిల్‌కొండ గ్రామం నుంచి వీరన్నకొండ వరకు వైభవంగా వీరభద్రస్వామి పల్లకిసేవ వందలాది మంది భక్తజనం మధ్య ఊరేగింపుగా కొండ వరకు చేరుకుంది.ముందుగా గ్రామంలోని ఆలయ ధర్మకర్త విజయ్‌కుమార్‌శర్మ ఇంటి నుంచి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు గావించి ముస్తాబు చేసిన రథయాత్రలో స్వామివారిని కూర్చోబెట్టి రథయాత్ర ముందుకు కదిలింది. మహిళల బొడ్డెమ్మల మధ్య నుంచి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు గావించి ముస్తాబు చేసిన రథయాత్రలో స్వామివారిని కూర్చోబెట్టి రథయాత్ర ముందుకు కదిలింది. మహిళల బొడ్డెమ్మల మధ్య, అడుగుల భజన, వివిధ రకాల వేషధారణలతో స్వామివారి పల్లకిసేవ కార్యక్రమం కన్నుల పండుగలా కొనసాగింది. స్వామివారి పల్లకి సేవను తిలకించడానికి గ్రామస్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని కొండపై వరకు సాగనంపారు. వచ్చిన భక్తజనానికి మరికల్ గ్రామానికి చెందిన శివకుమార్ తన సొంత నిధులతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో గ్రామ సర్పంచ్ బి.కృష్ణ, ఎంపిటిసి జగన్‌గౌడ్, ప్రజా ప్రతినిధులకు ఆలయ నిర్వాహకులు శాలువాలతో సన్మానం చేశారు.

కార్యక్రమంలో ఆలయ పూజారులు వీరన్నశర్మ, రాజేశ్వర్‌శర్మ, భరత్ శర్మ, దిలీప్‌శర్మ, ఆచార్యపూర్ గ్రామ సర్పంచ్ రాముశర్మ, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.





స్వామివారిని పల్లకి సేవలో ఊరేగిస్తున్న దృశ్యం

# గ్రామ దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే

**మల్దకల్ సవారమ్మ అవ్వ దేవర సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే**

**మల్దకల్, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని మల్దకల్ మండల కేంద్రంలోని సవారమ్మ అవ్వ దేవర సందర్భంగా అమ్మవారిని దేవాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అదేవిధంగా గ్రామంలోని గ్రామ దేవతలను కూడా ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోని గ్రామ దేవతలను పూజించడం వల్ల గ్రామానికి ఇలాంటి చెడుగాలి సోకకుండా గ్రామంపై ఎలాంటి నరదృష్టి రాకుండా గ్రామ దేవతలు కాపాడడం జరుగుతుంది. గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఆలయ ఛైర్మన్ ప్రహ్లాదరావు, వైస్ ఎంపిపి వీరన్న, సర్పంచ్ యాకోబు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అజయ్, నరెందర్, మధునాయకి, నారాయణ, పరశురాముడు, నర్సింహులు, కిష్టన్న, మల్దకల్ తిమ్మరాజు, ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.





గ్రామ దేవతను దర్శించుకున్న ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు

# నిరుపేద కుటుంబాల్లో సంతోషాలు నింపిన సీఎం కేసీఆర్..

**-కళ్యాణలక్ష్మి పథకంతో ఎన్నో కుటుంబాలకు భరోసా -ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**

**వెల్దండ, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:** పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి కేసీఆర్ తీసుకొచ్చిన వరమని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఆంధ్రా వలస పాలకుల పాలనలో పేదింటి ఆడ పిల్లలకు పెళ్లిళ్లు చేయలేక తల్లిదండ్రులు తమ కుతూర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భాలు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పేదింటి ఆడపిల్లలు కలిగిన తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను స్వయంగా చూసిన కేసీఆర్ ఆ కష్టాలను రూపుమాపేందుకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలను ప్రవేశ పెట్టి ఆత్మహత్యలను నివారించి బడుగు,బలహీన వర్గాలకు భరోసా కల్పిస్తున్న ఏకైక సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని ఆయన కొనియాడారు. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలోని ఏవీఆర్ గార్డెన్‌లో తహసీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై 59 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాదిముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలను ప్రవేశ పెట్టి పేదింటి ఆడపిల్లలు కలిగిన తల్లిదండ్రులకు బాసటగా నిలిచి ఆడపిల్లలకు మేనమామ కానుకగా రూ.1లక్ష అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో ఎదిగిన ఆడపిల్లలకు వివాహాలు చేయలేక ఎంతో మంది ఆత్మబలిదానాలు చేసుకునే వారని, సీఎం కేసీఆర్ ఆ సంఘటనలను చూసి చలించి ఈ పథకాలను ప్రవేశ పెట్టారని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయజైపాల్‌నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, నీరటి రాములు, సర్పంచ్‌లు మైసయ్య, అంజినాయక్, సూపరింటెండెంట్ మోహన్‌లాల్, నాయకులు భాస్కర్‌రావు, తిరుమల్‌రావు, కాలే వెంకటేష్, జంగిలి యాదగిరి, అలీ, రాజునాయక్, సోమయ్య, తానేష్, శ్రీనునాయక్, కరుణాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

# వినియోగదారుల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం అడిషనల్ కలెక్టర్ అపూ ర్వచౌహాన్ వినియోగదారుల ఫోరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ వినియోదారుల ఫోరం జిల్లా అధ్యక్షులు పి. కృష్ణ మాట్లాడుతూ కల్తీ సర్వమయం, తెలుసుకోకపోతే చావు ఖా యం, నాసిరకం అనిపిస్తే వెంటనే హెల్ప్‌లైన్ 180042500333 కు కాల్ చేయండని తెలిపారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటాడుతున్న సూపర్ మార్కెట్లో దోపిడీని తెలుసుకోండని అన్నారు. వాయిదా పద్ధతిలో ఏ వస్తువు కొనవద్దని, రియల్ ఎస్టేట్ మోసాలకు బలి కావ ద్దని ప్రతి ఒక్కరూ వినియోగదారుడే. నేడు సమాజంలో విక్రయి స్తున్న చాలా వస్తువులు కల్తీవని, కల్తీ రహిత సమాజం కోసం తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. వినియోగదారుడు వస్తువు కొన్న, సేవలు తీసుకున్న వాటివల్ల నష్టం జరిగి తటస్థంగా ఉంటారు తప్పా జరిగిన నష్టాన్ని ఈ విధంగా భర్తీ చేసుకోవాలనే కోణంలో ఈ వినియోగదారుడు ఆలోచించడం లేదని,వినియోగదారుడు నష్టపోయిన ఆ నష్టాన్ని భర్తీ చేసుకునేందుకు చట్టాలు ఉన్నాయన్న సంగతి చాలా మంది వినియోగదారులకు తెలియకపోవడం విచారకరమని, వినియోగదారులకు ఉన్న హక్కులు, బాధ్యతలు వంటి విషయాలపై అవగాహన కల్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వినియోగదారుడు ఏ వస్తువు కొన్నా ఖచ్చితంగా బిల్లు తీసుకోవాలని ఆయన సూచించారు. షాపు యజానులు బిల్లు ఇవ్వకపోయినా, కొన్న వస్తువు వల్ల నష్టం వాటిల్లిన తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. త్వరలో ఆయా గ్రామాల్లో వినియోగదారులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ కన్స్యూమర్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు రాఘవగౌడ్, మీడియా ఇంఛార్జి అనిల్‌కుమార్, కార్యదర్శి యు. రాముడు, సలహాదారు ముకుందరావు, ఆరగిద్ద చారి తదితరులు పాల్గొన్నారు.



వినియోగదారుల ఫోరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్

# సిపిఎస్ రద్దుకై ఏప్రిల్ 16న పెన్షన్ కాన్స్టిట్యూషనల్ మార్చ్..

**పాత పెన్షన్ ఉద్యోగ,**

**ఉపాధ్యాయుల రాజ్యాంగ హక్కు**

**అది సాధించే వరకు పోరాటం ఆగదు**

**టిఎస్ సిపిఎస్ ఈయు జిల్లా అధ్యక్షుడు వడ్డె నాగరాజు**

**గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :** నేడు భోజన విరామ సమయంలో గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక కెఎల్ఐ క్యాంపులో జిల్లా నీటి పారుదల కార్యాలయంలో టిఎస్ సిపిఎస్ ఈయు (తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్) జోగులాంబ గద్వాల జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ గతంలో సిపిఎస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిపిన పోరాటాల ఫలితంగా సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ,ఫ్యామిలీ పెన్షన్ వచ్చాయని,రాబోయే సాధారణ ఎన్నికలలోపు రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరద్ధరించే విధంగా పోరాటం ఉధృతం చేస్తామన్నారు. పెన్షన్ అనేది ఉద్యోగుల రాజ్యాంగ హక్కు అని ఆర్టికల్ 309లో స్పష్టంగా పేర్కొనబడిందని పాత పెన్షన్ సాధించే విధంగా టిఆఎస్ సిపిఎస్ఈయు రాష్ట్రశాఖ వచ్చే ఆగస్టు 23వ తేదీ వరకు కార్యాచరణ ప్రకటించిందని దానిలో భాగంగా ఏప్రిల్ 16వ తేదీ జిల్లా కేంద్రంలో ఉదయం 9 గం.లనుండి కాన్స్టిట్యూషనల్ మార్చ్ ఫర్ ఓల్డ్ పెన్షన్ (పాత పెన్షన్ సాధన ర్యాలీ) ర్యాలీని నిర్వహిస్తున్నామని సన్నాహక సమావేశంలో తెలిపారు. ర్యాలీ మార్గం జిల్లా కేంద్రం గద్వాల్లో స్థానిక పాత బస్టాండ్ నుండి మొదలై కొత్త బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌక్ వరకు కొనసాగి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పణతో ముగుస్తుందని జిల్లా నాయకులు తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర సహాధ్యక్షులు విష్ణు మాట్లాడుతూ వివిధ డిపార్టుమెంట్లలోని సిపిఎస్,ఓపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఇప్పటికే రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్,పంజాబ్ రాష్ట్రాలలో సిపిఎస్‌ని రద్దు చేశారని తెలంగాణ రాష్ట్రంలో కూడా సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిఎస్ సిపిఎస్ఈయు జిల్లా అధ్యక్షులు నాగరాజు రాష్ట్ర సహాధ్యక్షులు విష్ణు, జిల్లా కోశాధికారి వన్నవాడ రమేష్‌కుమార్, జిల్లా గౌరవాధ్యక్షులు బుచ్చన్న, జిల్లా క్రమశిక్షణ కమిటి ఛైర్మన్ నరసింహ, గద్వాల మండల అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సూర్యప్రకాష్‌రెడ్డి, ఎల్లస్వామి, పాల్వాయి లక్ష్మినారాయణ, శ్రీనివాసులు, జిల్లా సలహాదారుడు కర్రెప్ప, జిల్లా కార్యదర్శి మస్తాన్‌వలీ, జిల్లా టెక్నికల్ టీమ్‌సభ్యులు ఆంజనేయులు, జిల్లా ఈసి మెంబర్స్ సుధాకర్, వీరన్నశెట్టి, పృథ్వీరాజ్,గట్టుమండల ప్రధాన కార్యదర్శి పరశురాము, ధరూర్ మండల ఉపాధ్యక్షులు చిరంజీవినాయుడు పాల్గొన్నారు.



సిపిఎస్‌ను రద్దు చేయాలని కోరుతున్న దృశ్యం

## 37సారి రక్తదానం..

**- అలుపెరుగని సేవాగుణం**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** సమాజ సేవకుడు టంకరి శివప్రసాద్ యాదవ్ 37వ రక్తదానం చేసిన తన సేవా గుణాన్ని చాటుకున్నాడు. ఆపద ఉందటే ఎక్కడున్నా స్పందిస్తూ అందరి మేలు కోరుతూ సమాజహితం కోసం ముందుకుసాగుతున్నాడు. మంగళవారం హైదరాబాద్‌కు చెందిన వెంకట్‌రెడ్డి అనారోగ్యంతో సాయి సంజీవని దవాఖానలో చేరగా అక్కడి వైద్యులు మోకాలి ఆపరేషన్ చేయాలని ఓ పాజిటివ్ బ్లడ్ కావాలని సూచించడంతో విషయం తెలుసుకుని వెంటనే స్పందించాడు. మహబూబ్‌నగర్ మండలం రామచంద్రాపురం గ్రామం నుంచి వెళ్లి రక్తదానంచేసి బాధితుడినిఅండగా ప్రాణాలను కాపాడాడు.తాను ఇప్పటివరకు 37సార్లు రక్తదానం చేశానని,ఎవరికైనా ఎక్కవైనా ఆపద ఉండి రక్తం అవసరం ఉందంటే వెళ్తానని చెబుతున్నాడు సహాయఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ తెలిపారు..



## చలివేంద్రం ప్రారంభం..

**కోయిల్‌కొండ, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో జి.రాధా కృష్ణ జ్ఞాపకార్థం చలి వేంద్రాన్నిజి.మనోజ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జి.రాధాకృష్ణ పేరుమీద ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ఈకార్యక్రమానికి ముందుగా శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. వేసవి ముగిసే వరకు చలివేంద్రం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి జగన్, మాజీ ఎంపిటిసి బి.యాదవకుమార్, మాజీ ఉపసర్పంచ్ గులాం దస్తగిరి,వార్డు సభ్యులు రామస్వామి, బి. నాగరాజు, ఆరెశంకర్, గోపాల్, మాణిక్యం, కావలి కిష్టప్ప, రాములు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్‌రూం గృహాల అభ్యర్థుల ఎంపికపై అక్షేపణలు తెలియజేయాలి...

**కల్వకుర్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం గృహాలకు ధరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను, అనర్హులను గుర్తించి ప్రతి వార్డులో వార్డు సభలో ప్రదర్శించినట్లు మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ తెలిపారు. అర్హత, అనర్హత కలిగిన వారిపై ఏమైనా ఆక్షేపణలు ఉంటే 3 పని దినాల్లో సోమవారం లోపు మున్సిపల్ కార్యాలయంలో వ్రాత పూర్వకంగా సమర్పించాలని తెలిపారు.


## మండలానికి మూడు పల్లె దవఖనాల భవనాలు మంజూరు..

**ఇటిక్యాల, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉదండాపురం, సాసనూలు, బీచుపల్లి మూడు గ్రామ పంచాయతీలలో కొత్తగా ఆరోగ్య ఉప కేంద్ర భవనాలను నిర్మించేందుకు మంజూరు కాగా నేషనల్ హెల్త్ మిషన్ కింద ఈ భవనాలను నిర్మిస్తున్నట్లు పంచాయతీరాజ్ ఏఈ పాండురంగారావు తెలిపారు. ఒక్కో భవనం 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్నట్లు ఇప్పటికే టెండర్లు పూర్తయినట్లు టెండర్ పొందిన గుత్తేదారుడు అగ్రిమెంట్ చేసుకున్నాక పనులు ప్రారంభించనున్నట్లు ఈ పనులను పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షిస్తుందని మండల ఏఈ పాండురంగారావు తెలిపారు.



## ఎల్ఓసీ చెక్కులు అందజేత...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 04 ప్రభాతవార్త:**తెల్కపల్లి మండలంలోని పర్వతపూర్ గ్రామానికి చెందిన నర్మదమ్మకు మోకాలి చిప్పల ఆపరేషన్ కోసం రూ.2లక్షలు, యాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రిజ్వాన అనారోగ్య సమస్యలకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం రూ.1లక్షల చొప్పున మంజూరైన ఎల్ఓసీ చెక్కులను ఎమ్మెల్యే మర్రి జనార్ధనరెడ్డి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఆపద సమయంలో ఆదుకున్న ఎమ్మెల్యేకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని బాధితులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

**వెల్దండ, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:**మండల పరిధిలోని గానుగట్టుతండాలో రూ.2.40లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్, గ్రామ సర్పంచ్ పత్యానాయక్‌లు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని అంతర్గత రహదారులతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణలను పూర్తి చేసి స్వచ్ఛ గ్రామంగా నిలుపుతామన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు భీముడు, ఫకీరా, మంగ్ల, దేవేందర్, పున్యనాయక్, చిన్ననాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.



# పిహెచ్‌సిల్లో ప్రసవాల సంఖ్య పెరగాలి

**◆ గర్భిణీలకు మొదటి త్రైమాసికంలోనే ఎఎన్‌సి చెకప్, పిహెచ్‌సిల్లో ప్రసవాల సంఖ్య పెరగాలని లేదంటే చర్యలు తప్పవు: నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పాల్గొన్న అధికారులు

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్4 ప్రభాతవార్త:** మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఉట్కూర్, దామరగిద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ రెండు ప్రాథమిక కేంద్రాలు ఎఎన్‌సి చెకప్, ప్రసవాల సంఖ్యలో చాలా వెనుకబడి ఉందని ఆగ్రహ వ్యక్తం చేశారు. క్యాతన్‌పల్లి, విఠలాపూర్, పులిమామిడి, బిజ్వార్‌లో కొంతమంది గర్భిణీలు మొదటి ఎఎన్‌సిలు కాకుండా 2వ, 3వ ఎఎన్‌సి నమోదు ఎలా జరుగుతున్నాయని సూపర్‌వైజర్లు, మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఎఎన్‌సి, అనిమియా కేసులు, పిహెచ్‌సిల్లో ప్రసవాల సంఖ్య, కెసిఆర్ కిట్,గ్రామాల్లో బిపి షుగర్ పరీక్షల నిర్వహణ అలసత్వంపై ప్రశ్నించారు. దామరగిద్ద పిహెచ్‌సిలో నెలకు కేవలం 4 ప్రసవాలు మాత్రమే జరగడంపై ప్రశ్నించారు.ఇకనుండి నెలకు 30 ప్రసవాలు జరగాలని అందుకు ఏమైనా అదనపు మౌలిక సదుపాయాలు కావాలంటే చెప్పాలని ఆదేశించారు. పిహెచ్‌సి పరిధిలో బర్త్ ప్లానింగ్ ప్రకారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు జరగాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. గర్భిణీలకు, కిశోర బాలికలకు ఇస్తున్న ఐరన్ మాత్రలు బాధితులు తింటున్నట్లు ఎలా నిర్ధారణ చేసుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రతి బాధిత మహిళకు ఎఎన్ఎం దగ్గరుండి తినిపిస్తున్నారా ఒకవేళ క్రమం తప్పకుండా మాత్రలు తీసుకుంటే రక్తహీనత శాతం ఎందుకు తగ్గడం లేదని ప్రశ్నించారు. గ్రామాల్లో బిపి, షుగర్ పరీక్షలు వందశాతం నిర్వహించడం లేదని ఖచ్చితంగా ప్రతినెల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మాత్రలు అందించాలని ఆదేశించారు.లేనిపోంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య అధికారి డా. రాం మనోహర్, మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షల్లో ఎలాంటి కాపీ జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలి

**◆వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



అనూస్ స్కూల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** 10వ తరగతి పరీక్షల్లో ఎలాంటి కాపీలు జరగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారును ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని అనూస్ స్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు ఇతర సదుపాయాల గురించి ఆరా తీశారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించా లని అధికారు లను కలెక్టర్ ఆదేశించారు.

## ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్దీకరణకు దరఖాస్తుల స్వీకరణకు 30 వరకు తుది గడువు

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్దీకరణకు జారీ చేసిన జీవో 58,59లలో ప్రకటించిన స్థలాల క్రమబద్దీకరణ కు ఆక్రమణ తేదీ 2/06/2014 నుండి 02/06/2020కి జీఓ ఎంఎస్ నెంబర్ 29ద్వారా సవరణ చేసి దరఖాస్తులను మీసేవ ద్వారా కోరడం జరిగింది. ఈ దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 30వ తేదీ తుది గడువుగా ప్రకటించడం జరిగిందని,అర్హులైన వ్యక్తులు మీసేవ ద్వారా దరఖాస్తులు దాఖలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బేబీ షోలో అంగన్వాడీ చిన్నారికి అవార్డు



**శ్రీరంగాపురం,ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయంలో స్త్రీ,శిశు సంక్షేమ ఆధ్వర్యంలో జరిగిన పోషణ పక్వాడ ముగింపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరంగాపూర్ అంగన్వాడీ కేంద్రం-3 కు చెందిన చిన్నారి జీవన వెల్ బేబీ షోలో ఖఇఅమ్మ ఉయ్యాల కోన జంపాల" అనే పాట పాడి వెల్ బేబీ అవార్డును జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్,జిల్లా పరిషత్ చైర్మెన్‌లోక్‌నాథ్‌రెడ్డిలు అంగన్వాడీ టీచర్ మంజుల రాణికి అవార్డు, సర్టిఫికేట్ అందించారు. ఈ సందర్భంగా చిన్నారి జీవనను పలువురు అభినందించారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరిన జిల్లా రైతు సంఘం నాయకులు



ఢిల్లీ బయలుదేరిన జిల్లా రైతు సంఘం నాయకులు

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, ఎండి మహబూబ్ బాష,పరమేష్, పడిగన్న,కృష్ణయ్య, సాయిలు బయలు దేరారు. ఈ సందర్భంగా పరమేశ్వర చారి మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభు త్వం రైతులు, కార్మికులు, కూలీల పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఛలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం గతంలో రైతులకు నష్టం కలిగించే మూడు వ్యవసాయ నల్లచట్టాలను తీసుకువస్తే దాన్ని రైతులు పెద్దఎత్తున ఢిల్లీలో ధర్నా చేస్తూ ఈ మూడు వ్యవసాయ నల్లచట్టాలను వెనక్కి తీసుకోవాలని రైతులు సుమారు 14నెలల పాటు రైతులు సుమారు 670మంది చనిపోయిన తినడానికి తిండిలేక, నీళ్లలేక అక్కడ మంచి ట్యాంకర్లు రాకుండా రోడ్లకు మేకులు కొట్టి ఎన్నో ఇబ్బందులు పెట్టిన ధర్నా కార్యక్రమాన్ని మేము విరమించే ప్రసక్తేలేదని, రైతులు భీష్మించికూర్చున్న టైంలో నరేంద్ర మోదీ దిగి వచ్చి ఈమూడు నల్లచట్టాలు రైతులకు నష్టం కలిగించే విధంగా ఉంటే నేను వెనక్కి తీసుకుంటానని చెప్పి నేటి వరకు పార్లమెంట్‌లో అమలు చేయడం లేదని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరల చట్టం అమలు చేయాలని, గిట్టుబాటు ధరతో పాటు అదనంగా 50%కలిపి ఇవ్వాలని, అదే విధంగా కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకురావడం జరిగిందని, కార్మికులకు 8గంటల పని కాకుండా 12గంటలు పని చేసే విధంగా ఈ నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకురావడం జరిగిందని, ఇది కాకుండా పాత విధానాలనే ఉండాలని, అదే విధంగా ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తేసే ఆలోచనలో భాగంగా గతంలో కంటే బడ్జెట్ లో కోత విధించడం జరిగిందని, ఉపాధి కూలీలకు 20రోజులు పని కల్పించాలని రోజుకు రూ.600 కూలీ ఇవ్వాలని, ప్రభుత్వ సంస్థలను , ప్రైవేటుపరం చేయొద్దని పలు డిమాండ్‌లతో నేడు ఢిల్లీలో పెద్దఎత్తున ర్యాలీకి బయలు దేరడం జరిగిందని అన్నారు.

## నేడు ధూం ధాం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



మీసాల రాము మాదిగ

**వీపనగండ్ల,ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నేడు సాయంత్రం 4గంటలకు బారతదేశ ఉప ప్రధానమంత్రి డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో మహనీయుల విగ్రహాల దగ్గర తెలంగాణ దండోరా,తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధూంధాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రస్థాపన కమిటీ చైర్మెన్, తెలంగాణ దండో ర, తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్య క్షుడు మీసాల రాము మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భారతదేశ ఉపప్రధాన మంత్రి, అతి చిన్న వయసులోనే ఎమ్మెల్యే గా ఎన్నికై 30సంవత్సరాలకు పైగా కేంద్ర మంత్రిగా వివిధ శాఖలకు పని చేసి, ఎన్నో చట్టాలను అమలు చేసి, గొప్ప పార్లమెంటీరియన్‌గా, చరిత్ర సృష్టించిన డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ 116 జయంతి సందర్భంగా మండలంలో ధూంధాం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, కుల, మతాలకు,సంఘాలకు, రాజకీయాలకు అతీతంగా నిర్వహించబోయే మహనీయుల జయంతి ధూంధాం కార్యక్రమానికి మండల ప్రజలు ప్రతి ఒక్క రు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ఖిల్లాలో బలగం చిత్ర ప్రదర్శన



కుమ్మరి వీధిలో గ్రామస్థులంతా ఒకచోట చేరి బలగం సినిమా చూస్తున్న దృశ్యం

**ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక కుమ్మరి వీధి దేవాలయం దగ్గర రాత్రి బంధాలకు బంధవ్యాలకు మధ్య జరిగే కుటుంబ కథా చిత్రాన్ని సర్పంచ్ క్యామ వెంకటరమణ గ్రామ ప్రజలకు ఈ చిత్రాన్ని ఉచితంగా చూయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 3రోజుల పాటు ఈ చిత్రాన్ని గ్రామంలో ప్రధాన దేవాలయ ప్రాంగణంలో గ్రామస్థులకు చూపడం జరుగుతుందని అన్నారు. పల్లెల్లోని మనుషుల మధ్య బంధాలు, భావోద్వేగాలను ప్రదానం చేసుకొని తీసిన సినిమా బలగం గ్రామస్థులు, కుటుంబ సమేతంగా చూడదగిన చిత్రమని అన్నారు. కుమ్మరి వీధి దేవాలయం దగ్గరజనాలు అధికసంఖ్యలో వచ్చి సినిమాని తిలకించారని అన్నారు. మంచి సినిమా చూపించడం వలన సర్పంచ్ వెంకటరమణ ను గ్రామస్థులు అభినందించారు.

## ఆర్టీసీలో మహిళా కండక్టర్ వ్యవస్థను ఏర్పాటు చేసింది టీడీపీ

**సంపదను సృష్టించి..సంక్షేమ పథకాలు అమలు చేసింది టీడీపీ : ఇంటింటి ప్రచారంలో నందిమల్ల అశోక్**



ఆర్టీసీ డ్రైవరన్నతో మాట్లాడుతున్న టీడీపీ నాయకుడు నందిమల్ల అశోక్

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో నిర్వహించడం జరిగింది. అక్కడ ఉన్న వివిధ గ్రామాల ప్రజలతో, టీఎస్ ఆర్టీసీ కార్మికులతో మమేకమై వారి అభిప్రాయాలు పంచుకుంటూ తెలుగుదేశం పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు వివరించడం జరిగింది. చాలా మంది ప్రయాణికులతో ఆప్యాయంగా మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని,రోడ్లు,స్కూల్లు, మంచినీటి సదుపాయా లు, పచ్చదనం, పరిశుభ్రత, జన్మభూమి కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేసి అభివృద్ధికి తోడుపడ్డది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఆర్టీసీ కార్మికులతో మాట్లాడుతూ అనేక సంస్కరణలు తీసుకొచ్చి కార్మికులను ఆదుకున్నది టీడీపీ అని అన్నారు. ప్రజలు ముక్తకంఠంతో రావుల చంద్రశేఖర్ రెడ్డి చేసిన నీతివంతమైన పాలన గురించి మాట్లాడి మరోసారి రావులను ఎమ్మెల్యే గా చూడాలని అందుకు మీరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.రవి యాదవ్, నందిమల్ల రమేష్, ఖలీల్, కొత్తగొల్ల శంకర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## రూ. 5 కోట్ల 30లక్షలతో మండలంలో సిసి రోడ్ల పనులు

**ఇటిక్యాల, ఏప్రిల్ 04 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 29 నరగామ పంచాయతీలు 6 వాటి పంచాయతీ అనుబంధ గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం మండలానికి 3 విడతలుగా 94 సిసి రోడ్ల పనులకు రూ. 5 కోట్ల 70 లక్షలనిధులు మంజూరైనట్లు ఈనిధులతో మార్చి నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ కమిషనర్ రెండి ఆదేశాలు ఉండడంతో 90 శాతం మేర 85 పనులు పూర్తి చేసినట్లు పంచాయతీ రాజ్ ఏఈ పాండురంగారావు తెలిపారు. మండల పరిధిలోని 33 గ్రామాలలో అంతర్గత రోడ్ల స్థానంలో సిసి రోడ్లను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు మరో 40 లక్షల రూపాయల మేర సిసి రోడ్ల పనులు మార్చి నెలాఖరు నాటికి కూడా ప్రారంభించకపోవడంతో పనులు నిలిచిపోయినట్లు ఏఈ తెలిపారు.మండలంలో 1వ విడత 25 పనులకు 1 కోటి 25 లక్షలు, రెండవ విడతలో 34 పనులు, 1 కోటి 75 లక్షలు,3వ విడత 23 పనులకు 2 కోట్ల 30 లక్షల రూపాయలు సిసి రోడ్లు పనులకు మంజూరు అయినట్లు అలాగే అదనంగా అత్యవసరమైన గ్రామాలకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో మరో 8 సిసి రోడ్ల పనులకు అనుమతులు వచ్చినట్లు ఏఈ పాండురంగారావు తెలిపారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



కంటి పరీక్షలు చేయించుకుంటున్న మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కంటిచూపు సమస్యతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కంటి వెలుగు పథకం రూపుదిద్దుకుందని మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం 15వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ముఖ్య అతిథులుగా హాజరై వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకాన్ని ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా తెలంగాణలోని అన్ని జిల్లాల ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు, మందులు అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ విక్రంసింహారెడ్డి, స్థానిక కౌన్సిలర్ బండారు కృష్ణ, కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ, విభూది నారాయణ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ డి.డానేలు, ఎం.సురేందర్, సయ్యద్ ఇంతియాజ్, అప్రోమెట్రిస్ట్ డా.ఎండి.ఖాదర్,ఆర్‌పీ జయమ్మ, సురేష్, వజ్రమ్మ, శ్రావణి, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## సీఎఫ్ఈఎల్ ఇంగ్లీష్ ఫెయిర్ ప్రోగ్రాంను ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్



**వనపర్తి టౌన్,ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో శ్రీచక్ర టాలెంట్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సీఎల్ఎఫ్ ఇంగ్లీష్ ఫెయిర్ ప్రోగ్రాం మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, స్థానిక కౌన్సిలర్ ఏర్పుల లక్ష్మీ రవికుమార్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రతి తరగతి గదులను సందర్శించారు. మొదటగా వెల్కమ్ టు సీపీఎల్ ఇంగ్లీష్ ఫెయిర్ శ్రీచక్ర స్కూల్ ఎఫ్ఎం రేడియో ఇండిగో ఎయిర్ వేస్, జెట్ ఎయిర్ వేస్ బోర్డు పాసుల ద్వారా ఈ కార్యక్రమాన్ని సందర్శించడానికి అతిథులకు, పిల్లల తల్లిదండ్రులకు, పిల్లలకు సందర్శించే విధంగా అనుమతి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ ఆధ్వర్యంలో నేడు బైక్ ర్యాలీ

**వీపనగండ్ల,ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** చిన్నంబావి మండలం నుండి నేడు డా.బాబు జగ్జీవన్‌రావు, జ్యోతిరావుపూలే,డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి బైక్‌యాత్రను ప్రారంభిస్తున్నట్లు మండల ప్రధాన కార్యదర్శి మురళి తెలిపారు. డా.బాబు.జగ్జీవన్ రావు జయంతి, ఈనెల 11న మహాత్మ జ్యోతిబాపూలే జయంతి, 14న డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని ఏప్రిల్ మాసం మొత్తాన్ని మహనీయుల మాసంగా జరుపుకోవాలని, అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్రలను, రక్తదాన సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలను చైతన్యవంతం చేయడానికి ఏప్రిల్ 1నుండి30వ తేదీ వరకు రాజ్యాంగాన్ని రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందామని జిల్లా వ్యాప్తంగా జరిగే పూలే అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్రలను జయప్రదం చేయాలని అన్నారు.దళిత,గిరిజన,మహిళ, బడుగు,బలహీన వర్గాల ఆర్థిక సామాజిక రాజ్యాంగపరంగాజరిగే ప్రతి వాటిని రక్షించుకోవాలని తెలిపారు. బైక్ సందేశ్ యాత్రలకు ముఖ్య అతిథిగా వనపర్తి జిలాంల కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు బీసాల శరత్ లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన మంత్రి

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్04 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండలం ఏదుల గ్రామానికి చెందిన శివ శంకర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం ఉస్మానియా ఆసుపత్రిలో శివ శంకర్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. వైద్యులను చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు.



## ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా విద్యార్థులకు హెల్త్ కిట్స్ అందజేత



**మూసాపేట, ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** మూసపేట మండల పరిధిలోని జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా విద్యార్థులకు హెల్త్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా డా. ఆదిశేషయ్య మాట్లాడుతూ విద్యార్థులకు రోగ నిరోధకశక్తి పెరగడం కోసం అలాగే మెదడు డెవలప్‌మెంట్ కోసం ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా కిసాన్ దేశమని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగిన హిందీ పరీక్ష

**ఇటిక్యాల, ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఇటిక్యాల, కొండేరు కోదండపురం, ఎర్రవల్లి చౌరస్తాలో గల పదవ బెటాలియన్‌లో గల ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాలలో పదవ తరగతి వార్షిక పరీక్షలో భాగంగా 2వ రోజు హిందీ పరీక్ష ప్రశాంతంగా కొనసాగినట్లు ఎంఈఓ రాజు తెలిపారు. మండలంలో 4 పరీక్ష కేంద్రాలలో 648 మంది విద్యార్థులు పరీక్షకుహాజరు కానుండగా రెండోరోజు హిందీ పరీక్ష కొనసాగగా ఒక దివ్యాంగురాలుకి మినహాయింపు ఉండగా ఇక మిగతా అందరూ కూడా పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ రాజు తెలిపారు. ఇటిక్యాల పరీక్ష కేంద్రాన్ని జిల్లా విద్యాధికారి సిరాజుద్దిన్ తనిఖీచేశారు. అదేవిధంగా వావిలాల గ్రామ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థికి వాంతులు కాగా వెంటనే పరీక్ష కేంద్రం సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి పరీక్ష రాయించినట్లు ఎంఈఓ తెలిపారు

## రెండు మట్టి టిప్పర్లు, జెసిబి పట్టివేత



**ఇటిక్యాల, ఏప్రిల్04 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బీచుపల్లి కృష్ణానదిలో కొండపేట సమీపంలో అనుమతులు లేకుండా అక్రమంగా జెసి బిని ఏర్పాటుచేసి రెండు టిప్పర్ల ద్వారా నదిలోని ఒండ్రుమట్టిని గద్వాల శివారులోకి అక్రమంగా ఇటుక బట్టీలకు తరలిస్తున్నారనే పక్కా సమా చారంతో పోలీసులు మైనింగ్ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేసి మంగళవారం అర్ధరాత్రి సమయంలో అనుమతులు లేకుండా జెసిబితో మట్టిని తరలిస్తుండగా 2 మట్టి టిప్పర్లు, ఒక జెసిబిని పట్టుకుని కేసు నమోదు చేస్తున్నట్లు జిల్లా మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ విజయరామరాజు తెలిపారు.

## వీరహనుమాన్ విజయశోభయాత్రను విజయవంతం చేయండి



**వనపర్తి టౌన్,ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ శోభయాత్రను జిల్లాలో భారీ కాన్వాయ్ తో సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహిస్తున్నారని హిందూ బంధువులందరు హాజరుకావాలని జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లా బజరంగ్‌దళ్ సంయోజక్ మద్ద శివకృష్ణ యాదవ్ తెలిపారు. జాతీయవాదులు, హిందుత్వవాదులు, హిందూ ధర్మాక్షేత్రాలు, హిందూ సంస్థలు, పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రైతులకు అడవిపందుల నుండి కష్టాలు



పందులు నాశనం చేసిన ఫామాయిల్ తోట

**వీపనగండ్ల,ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సంపత్‌రావుపల్లి గ్రామంలో సోమవారం రాత్రి అడవిపందులు ఫామ్ ఆయిల్ తోటను నాశనం చేశాయి. వివరాల్లోకి వెళితే సంపత్‌రావుపల్లి గ్రామ సర్పంచ్ మోజర్ల రామేశ్వరరావు ఫిబ్రవరి నెలలో 70 ఫామాయిల్ చెట్లను పొలంలో నాటురు.అయితే సోమవారం రాత్రి అడవిపందులు అన్ని చెట్లను నాశనం చేశాయి.పెంచిన చెట్లను నాశనం చేసిన అడవిపందుల నుండి తోటను రక్షించాలని, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ జంక్షన్ ధర్నాలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు

**ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** రాహుల్ గాంధీపై అనర్హతవేటు ప్రజాస్వామ్యం కూని చేయడమే. మోదీ నిరంకుశ పాలనపై నిరాశ వ్యక్తం చేస్తూ ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర అచల భారత ఫిషర్మెన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష పాల్గొన్న జిల్లా ఫిషర్మెన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గాండ్ల నరేందర్ జిల్లా నాయకులు నరేందర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీపై జరుగుతున్న కుట్రను దేశ ప్రజలు చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు రాహుల్ గాంధీ వెంట ఉన్నారని తెలిపారు.



## ఆయుష్ ద్వారా విద్యార్థులకు హెల్త్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ



**అడ్డాకుల,ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆయుష్ శాఖ ద్వారా హెల్త్ న్యూట్రిషన్ కిట్లు రాగి లడ్లు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. జ్ఞాపకశక్తి పెంపొందాలని మెమోరీ కిట్, రాగులు తీసుకోవడం వలన కలిగే ఆరోగ్య లాభాలు అనగా రాగి మందు విటమిన్ ఏ, కాల్షియంతో పాటు పీచు పదార్థాం ఖనిజ లవణాలు, అమోనియం, ఆసిడ్ ఫుడ్ పుష్కలంగా ఉంటాయని, తైదల యొక్క మంచి గుణాలను దృష్టిలో ఉంచుకొని లడ్డు రూపంలో గాని ఇతర పదార్థాల రూపంలో వాడాలని సూచించడం జరిగింది. ఈ మెమోరీ కిట్ జ్ఞాపకశక్తి పెంపొందుదలతో పాటు భయాందోళన ఆత్రుతను తగ్గించి పిల్లలు పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యేందుకు దోహదం చేస్తుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజుల భీమన్న యాదవ్, ఎంపీటీసీ రంగన్న గౌడ్, ఆయుర్వేదిక్ డాక్టర్ కె.లావణ్య,ప్రధానోపాధ్యాయులు ఉమాపతిరెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటీలోని 12వ వార్డు రాజనగరంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి శ్రీధర్, స్థానిక కౌన్సిలర్ అలివేలు గోపాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ముందుచూపుతో ప్రజలకు అందత్వం రాకుండా ప్రస్తుతం కంటి చూపుతో బాధపడుతున్న ప్రజలకు ఉచితంగా కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేసి కంటి అద్దాలను పంపిణీ చేస్తూ అవసరమైన వారికి ప్రభుత్వమే ఉచితంగా ఆపరేషన్ చేయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్,గొర్ల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్,కౌన్సిలర్ నాగన్న, మాజీ ఎంపీటీసీ విజయమ్మ, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



:కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్

## కష్టపడి పని చేస్తే పార్టీలో గుర్తింపు

● ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ● బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** కష్టపడి పని చేస్తే పార్టీలో తప్పక గుర్తింపు లభిస్తుందని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పెద్ద నాయకుడి నుంచి క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ కష్టపడితే పదవులు వాటంతట అవే వస్తాయన్నారు. మహబూబ్‌నగర్‌లోని వల్లభ్‌నగర్ చెందిన రిటైర్డ్ ఎంఈవో రాములు, కాంగ్రెస్ నాయకుడు కిషోర్ సహా బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుమారు 100మంది వరకు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు భూత్పూరులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కండువా కప్పి వారిని పార్టీలో ఆహ్వానించారు. కార్యకర్తలు ఏ బాధత్య నిర్వర్తించినా అంకితభావం, ఓపిక, క్రమశిక్షణతో నిర్వహించాలన్నారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యకర్తలు పార్టీకి కీలకమన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు శివరాజ్, కౌన్సిలర్లు కిషోర్, సంధ్య, శ్రీనివాస్‌రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, నాయకులు గమాల్ శ్రీనివాస్, శేఖర్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన నాగన్న చికిత్స నిమిత్తం రూ.1లక్ష, అంకూర్ గ్రామానికి చెందిన దేవమ్మ చికిత్స నిమిత్తం రూ.1.5లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో వ్యవసాయ శాఖ మంత్రిసింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేస్తున్న మంత్రి

## పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు తీసుకెళ్లరాదు

-నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** పరీక్ష కేంద్రాల్లోకి ఎవ్వరు మొబైల్ ఫోన్లు తీసుకొని రాకుండా చూడటం, ఇన్విజిలేటర్లను తనిఖీ చేయడం సీఎస్ మరియు డీఓల బాధ్యత అని డీఈఓ గోవిందరాజులు పేర్కొన్నారు. ప్రశ్న పత్రాలను ఉదయం 9.25 గంటలకు ఇన్విజిలేటర్లకు అందజేయాలని, లేడి ఇన్విజిలేటర్లు పరీక్ష హాలులోకి హ్యాండ్ బ్యాగులను తీసుకెళ్లకూడదన్నారు. ప్రశ్న పత్రాలను పంపిణీకి ముందు కవర్ లేదా బ్యాగ్‌లో ఉంచాలని, ఎఎన్ఎంల బ్యాగులను మొబైల్ కోసం తనిఖీ చేయాలన్నారు. కేంద్రంలో రిలీవర్ ఉండకూడదని, ఇన్విజిలేటర్లకు వారి విధుల నిర్వహణలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని స్పష్టంగా సూచించండి, ఏదైనా అలసత్వం గమనించినట్లు అయితే డీఈఓకు నివేధిక ఇవ్వాలని,వారిపై చర్యలు తీసుకోబడుతుందన్నారు.పరీక్షలు నిష్పక్షపాతంగా నిర్వహించబడుతాయని,ఎలాంటి అవకతవకలు ఉండకూడదన్నారు. ప్రధాన సమాధాన పత్రాలతో పాటు అదనపు షీట్లను సరఫరా చేయవద్దని, ఆరగంట తర్వాత అదనపు షీట్లను సరఫరా చేయవచ్చునని డీఈఓ సూచనలు జారీ చేశారు. జిల్లాలో మంగళవారం హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని, లింగాల పరీక్షా కేంద్రంలో చూచిరాత కారణంగా ఒక విద్యార్థి డిబార్ చేయడం జరిగిందని డీఈఓ తెలిపారు.

## మత సామరస్యాలకు ప్రభుత్వం పెద్దపీట

-ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** మత సామరస్యానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ధపీట వేసి అన్ని మతాలను సమాన దృష్టితో చూస్తుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, బీఆర్ఎస్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్‌లు హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ అన్ని మతాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో అందరు సంతోషంగాఉండాలనే ఉద్ధేశ్యంతోనే సీఎం కేసీఆర్ అన్ని మతాలకు ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఉపవాస దీక్షలతో అల్లా అనుగ్రహం పొందడం అదృష్టమన్నారు. ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఏజాస్, గోరటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాములు, నాయకులు షాన్‌వాజ్‌ఖాన్,మక్బూల్, సురేందర్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి,వెంకటేష్ ఉన్నారు.

## కార్యకర్తలే పార్టీకి కీలకం

▸▸ సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ చేరవేయాలి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

▸▸ రాజాపూర్‌లో అట్టహాసంగా ఆత్మీయ సమ్మేళనం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** కార్యకర్తలే పార్టీకీ కీలకమని,వారికి ఎల్లపుడూ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం రాజాపూర్‌లో అట్టహాసంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 5వేలకు పైగా కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులతో సందడిగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యకర్తలు ఎంత బలంగా పటిష్టంగా ఉంటే పార్టీ అంత బలంగా ఉటుందన్నారు. 9 ఏండ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు చేరవేయాలన్నారు. ప్రతి సంక్షేమ పథకాన్ని గడపగడపకూ చేర్చాలన్నారు. 70 ఏండ్లలో కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణక చేసిందేమి లేదన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా దశ దిశను మార్చి సస్యశ్యామలం చేసేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించినపాలమూరు-రంగారెడ్డి పథకం పనులను అడ్డుకున్న నీచ చరిత్ర కాంగ్రెస్ నాయకులదన్నారు. కుల మత రాజికీయాలు చేస్తూ ఓట్లు దండుకునే ఆలోచన తప్ప ఈ ప్రాంతం అభివృద్ధి గురించి ఆలోచన చేయని పార్టీ బీజేపీ అన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ముందు చూపుతో నేడు దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలిచిందన్నారు. రైతు సంక్షేమ పథకాలు దేశవ్యాప్తం చేసేందుకే సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేశారన్నారు. విద్యా, వైద్యంలో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలుకరిస్తూ భోజనం వడ్డించారు.కార్యక్రమంలో గిరిజనకార్పొరేషన్ చైర్మన్‌వాల్యానాయక్, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్, సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్,ఎంపీటీసీఅభిమన్యురెడ్డి,నాయకులుశ్రీశైలంయాదవ్ పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** 10వ తరగతి పరీక్షలను అత్యంత కట్టుదిట్టంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి ఆదేశించారు. 10వ తరగతి పరీక్షలను పకడ్బందిగా నిర్వహించేందుకు గత 15 రోజుల నుంచి చర్యలు తీసుకుంటున్నప్పటికి రెండు రోజుల నుంచి ప్రశ్నపత్రం లీకేజీ, కాపీయిర్ సంఘటనలు జరగడం సరైనవి కాదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం సాయంత్రం కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు, మంత్రులు సైతం పరీక్ష కేంద్రంలో సెల్‌ఫోన్‌తో లోపలికి వెళ్లడానికి వీలు లేదని ఆదేశించారు. చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్, మేనేజ్‌మెంట్ ఎవరైనా సరే పూర్తి తనిఖీ చేసి సెల్‌ఫోన్ లేకుండా మాత్రమే లోపలికి పంపే బాధ్యత పోలీస్ శాఖ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, కాపీయింగ్ జరగకుండా ఇన్విజిలేటర్లు పకడ్బందిగా చర్యలు తీసుకోవాలని, లేదంటే ఇన్విజిలేటర్లపై చర్యలు తప్పవన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు పకడ్బందిగా కొనసాగుతున్నాయన్నారు. ఏ ఒక్కరికి పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్ తీసుకెళ్లకుండా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్లు అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎవరైతే సెల్‌ఫోన్‌తో హాజరవుతారో వారిని సర్వీస్ నుంచి తొలగించడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాతనే లోపలికి అనుమతించాలని, పోలీస్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అదనపు ఎస్పీని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్, అదనపు ఎస్పీ రామేశ్వర్, డీఈఓ గోవిందరాజులు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్‌రావు తదితరులు ఉన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జిల్లా అధికారులు



04ఎంబిఎన్ఆర్ 24: వీసీలో మాట్లాడుతున్న విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, హాజరైన కలెక్టర్, అధికారులు

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్4 ప్రభాతవార్త:** 10వ తరగతి పరీక్షలను అత్యంత కట్టుదిట్టంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు గత 15 రోజుల నుండి చర్యలు తీసుకుంటున్నప్పటికిని రెండు రోజుల నుండి ప్రశ్నపత్రం లీకేజ్, కాపీయింగ్ సంఘటనలు జరగటం సరైనవి కాదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం సాయంత్రం కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు, మంత్రులు సైతం పరీక్ష కేంద్రంలో సెల్‌ఫోన్‌తో లోపలికి వెళ్లడానికి వీలు లేదని ఆదేశించారు. చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్, మేనేజ్‌మెంట్ ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేసి సెల్‌ఫోన్ లేకుండా మాత్రమే లోపలికి పంపే బాధ్యత పోలీస్ శాఖ తీసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీచేయాలని కాపీయింగ్ జరగకుండా ఇన్విజిలేటర్లు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని లేదంటే ఇన్విజిలేటర్లపై చర్యలు తప్పవన్నారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా కొనసాగుతున్నాయన్నారు. ఏ ఒక్కరికి పరీక్ష కేంద్రంలో సెల్‌ఫోన్ తీసుకువెళ్లకుండా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ప్రతి సెంటర్‌లో సిసి కెమెరాల సమక్షంలో ప్రశ్నాపత్రం బాక్సులు తెరవడం, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జవాబు పత్రాలు తరలించేదుకు సైతం పోస్టల్ శాఖకు అవసరమైన సదుపాయాలు కల్పించి భద్రంగా చేరవేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పరీక్షలు జరుగుతున్నప్పుడు ప్రతి పరీక్ష కేంద్రానికి పోలీస్ బందోబస్తు, 144 సెక్షన్, జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేవిధంగా రెవెన్యూ,పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పరీక్షలు మరింత కట్టుదిట్టంగా నిర్వహించేందుకు డిఇఒ, పోస్టల్, పోలీస్, రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు,డీఈఓ లియాఖత్ అలీ పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

● డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

**లింగాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజలు అభివృద్ధి చెందాంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని డిసిసి అధ్యక్షులు, మాజీఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ మండల కేంద్రంలోని శ్రీ కోదండరామాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవాలయం దగ్గర కూడారాజకీయం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఒక ఎమ్మెల్యేగా ఉండి దేవాలయాలకు చేసింది ఏమి లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యేపై ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందని ఆయన విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో అసమర్థత పాలనపై ప్రజలు చరమగీతం పాడతారని తెలిపారు. ఏ గ్రామానికి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి గురించి తెలియజేయాలని కార్యకర్తలకు సూచించారు. హాత్ సేత హాత్ జోడో అభియాన్ యాత్ర కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి గురించి తెలియజేయాలని కార్యకర్తలకు సూచించారు. హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కోస గడప గడపకు తిరగాలని సూచించారు. అచ్చంపేట నియోజవర్గంలో జరుగుతున్న సమస్యల గురించి గడప గడపకు తెలియజేయాలని ఉద్దేశంతో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు.జోడో యాత్ర లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి, శ్రీరంగాపూర్, గురువారం నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వర్‌రావు,ఎంపిపి లింగమ్మ, వైస్ ఎంపిపి నారాయణగౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డా. శ్రీనివాస్‌రాథోడ్,మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ,టౌన్ ప్రెసిడెంట్ పూజారి వెంకటయ్య, మహిళ పట్టణ అధ్యక్షురాలు విజయలక్ష్మి, మండల కో ఆప్షన్ మెంబర్ షఫీ, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్‌రెడ్డి,రాయవరం మాజీ సర్పంచ్‌మల్లయ్య,దారారం మాజీసర్పంచ్ శ్రీశైలం, చెన్నంపల్లి మాజీ సర్పంచ్ విష్ణు పటేల్, జాకీర్, సూరాపూర్ తిరుపతయ్య, ఎంపిటిసి వెంకటస్వామి,అంబటిపల్లి డిప్యూటి సర్పంచ్ జనార్ధన్, చెన్నంపల్లి అంజి, ఎరుకల అంజి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

# గులాబీ జెండాతోనే జీవితాల్లో వెలుగులు

● దేశ రాజకీయాల్లో తిరుగులేని శక్తిగా బిఆర్ఎస్ పార్టీ

● రైతులకు గౌరవం తీసుకొచ్చిన ఘనత సీఎం కెసిఆర్‌దే

● గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**ధరూర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చింతరేవుల చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మండల అభివృద్ధి నివేదికను ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొని చదివి వినిపించారు. గులాబీ జెండాతోనే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని ఎమ్మెల్యే అన్నారు.ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ధరూర్ మండలం, చింతరేవుల చౌరస్తాలో కొనసాగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు బ్యాండ్, బాజా భజంత్రీలతో ఎమ్మెల్యేకు ఆహ్వానం పలికారు. మండల పార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్‌కుమార్ వైస్ ఎంపిపి ఎమ్మెల్యేకు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి 24 గంట కరెంటు, రైతులకు రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పెన్షన్లు కెసిఆర్ కిట్టు, న్యూట్రిషన్ కిట్టు వంటి నగదు బదిలీపథకాలతో పాటు సిసి రోడ్ల, డ్రైనేజీల నిర్మాణాలు, స్మశాన వాటికలు,మన ఊరు మనబడి గద్వాల మండలంలో పాఠశాలలకు మౌలిక వసతులు కల్పిస్తూ ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. వివిధ అభివృద్ధి పనుల గద్వాల మండలంలో సుమారు 311 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపిపి నజీమున్నిసా బేగం, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి,ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు విజయ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, ఆలయకమిటి ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు ఈశ్వరయ్య,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సంగీత,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి



పాల్గొన్న కార్యకర్తలు, మహిళలు

# ఉమ్మడి గండీడ్ మండల సర్వసభ్య సమావేశం

● హాజరైన ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి

**గండీడ్, ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి సర్వసభ్య సమావేశానికి పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. వివిధ గ్రామాల సర్పంచ్‌లు వారికి రావాల్సిన నిధుల గురించి చర్చించగా ఎమ్మెల్యే వారి సమస్యలకు సానుకూలంగా స్పందించారు. మిషన్ భగీరథ నీళ్లు సరిగ్గా రావడం లేదని పలువురు సర్పంచ్‌లు,ఎంపిటిసిలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.ఉమ్మడి గండీడ్,మహ్మదాబాద్ మండలాలలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఎంజిఎన్ఆర్ ఇజిఎస్‌లో మంజూరైన సిసి రోడ్లను త్వరగా పూర్తి చేయాలని ఏఈలను ఆదేశించారు. మరికొంత మంది ఆయా గ్రామాల సర్పంచ్‌లు, జాతీయ రహదారుల వెంబడి దర్జాగా నకిలీ నీరా (క్లోరాల్) కల్లును అమ్మటం గురించి ఎక్సైజ్ సిఐ,ఎస్సైలను వివరణ సర్వసభ్య సమావేశంలో కోరదామని నిర్ణయించి రాగా సమావేశానికి ఎక్సైజ్‌శాఖ వాళ్లు ఎవరూ హాజరు కాకపోవడంతో సర్పంచ్‌లు ఆగ్రహానికి గురయ్యారు. అంగన్‌వాటి టీచర్లు సరిగా పని చేయడం లేదని, లేనివారి పేర్లు రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ప్రభుత్వం నుండి గుడ్లను, వివిధ రకాల ఆహార పదార్థాలను పొంది లబ్దిదారులకు అందించకుండా కిరాణా షాపుల్లో అమ్ముతున్నారని, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు పర్యవేక్షణ చేయడం లేదని పలువురు సర్పంచ్‌లు అంగన్‌వాడి సూపర్‌వైజర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి కొంతమంది ప్రభుత్వ అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కావలసి ఉన్నా ఏదో ఒక సాకుతో కిందిస్థాయి సిబ్బందిని పంపించి చేతులు దులుపుకుని మా సమస్యలను వినటానికి కూడా నోచుకోవడం లేదని పలువురు ప్రజా ప్రతినిధులు వాపోయారు. కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి, ఎంపిడిఓ రూపేందర్‌రెడ్డి, డిప్యూటి తహసిల్దార్ ఇంతియాజ్, ఎంపిఓ శంకర్‌నాయక్, ఎంపిపి మాధవి, వైస్ ఎంపిపి ఈశ్వరయ్యగౌడ్, కో ఆప్షన్ సభ్యుడు సలీం, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు

## ఇసుక రవాణా సక్రమంగా జరుగుతుందా లేదా అధికారులు తప్పనిసరిగా తనిఖీలు చేయాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** ఇసుక రవాణా సక్రమంగా జరు గుతున్నదా లేదా అధికారులు తప్పనిసరిగా తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో సమావేశం హాలులో తహసిల్దార్‌తో ఇసుక కమిటి సమావేశంలో ఇసుక రవాణాపై సమావేశం నిర్వహించారు. ఇసుక రవాణాపై సమావేశం నిర్వహించారు. మండలాల్లో ట్రాక్టర్ లోడ్‌తో ఇసుక కనిపిస్తే సీజ్ చేయాలని అన్నారు. ఆన్‌లైన్ పద్ధతి ద్వారా ఎక్కడెక్కడ సరఫరా అవుతున్నదో విచారించాలన్నారు.సిసి రోడ్ల నిర్మాణంలో ఎక్కడి నుండి ఇసుక వస్తున్నదో పూర్తిగా వివరాలు తెలుసుకోవాలని, మన ఇసుక వాహనం ద్వారా ఇసుక రవాణా జరగాలని, రాజోలి మండలం తుమ్మిళ్లలో పూడిక పద్ధతిలో ఇసుక తీయడం జరగాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రౌండ్ వాటర్, మైనింగ్, ఇరిగేషన్ అధికారులందరు కలిసి గుర్రంగడ్డ కృష్ణానదిలో 5,250 క్యూబిక్ మీటర్ల ఇసుకపాయింట్‌ను గుర్తించామని ఎడి మైన్స్ అధికారి కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.జిల్లాలోని గుర్రంగడ్డ, తుమ్మిళ్ల ప్రాంతాల ఇసుక తనిఖీ చేయా లన్నారు. సమావేశంలో ఆర్డీఓ రాములు, ఏడి మైన్స్ విజయరామరాజు, ఇరిగేషన్ రహీముద్దిన్, శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఈఈ ఆంజనేయులు, తహసిల్దార్ పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రి పదవికి సబితా ఇంద్రారెడ్డి రాజీనామా చేయాలి

**కల్వకుర్తి, ఏప్రిల్ 04 ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా 10వ తరగతి పరీక్ష పత్రాల లీకేజీ ఘటనలపై విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పూర్తి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని కల్వకుర్తి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రాపోతు అనిల్‌గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏం నడుస్తుందంటే లీకేజీల వ్యవహారం నడుస్తుందన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష పత్రాల లీకేజీలపై సీఎం, మంత్రులు స్పందించకపోవడం చాలా బాధకరమన్నారు. భవిష్యత్తు మీద ఎన్నో ఆశలతో ఏడాది కాలంగా చదువుకుంటూ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఈ ఘటనలు గుదిబండలా తయారై వారు మనోస్థైర్యాన్ని కోల్పోతున్నారన్నారు.ప్రశ్నపత్రాలలీకేజీలపై రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తూ తప్పిదాలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు.కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుబీసబాలరాజు, నియోజకవర్గకార్యదర్శి జంగయ్య గౌడ్, ఆమనగల్లు పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ ఉన్నారు.



మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రాపోతు అనిల్‌గౌడ్